తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
19 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :










# బిసి బంద్ సక్సెస్

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్, మెదక్ జిల్లాల్లో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. బంద్ ప్రశాంతంగా కొనసాగింది. చాలా ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మిగతా లోపలి పేజీల్లో..













# 'స్థానిక' ఎన్నికలపైనే.. రాజకీయ పార్టీల చూపు

## తేలని బిసి రిజర్వేషన్ల అంశం
## కాంగ్రెస్‌కు ప్లస్ ఆ..? మైనస్ ఆ..?
## తలోదారిలో బిజెపి, టీఆర్ఎస్

**మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 18 (జనం సాక్షి)**
మహబూబ్నగర్ జిల్లాలో రాజకీయపక్షాలు స్థానిక సంస్థల ఎన్నికల పైనే ప్రత్యేక దృష్టి సారించాయి. ఎంపీపీ ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ పదవులకు ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని ఆసక్తితో వివిధ రాజకీయ పక్షాలు ఎదురుచూస్తున్నాయి.

ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు బీసీలకు 40 రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేసే అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున ఈ రిజర్వేషన్ పై తీర్పు ఎలా వస్తుందోనన్న సర్వత్ర ఆసక్తి నెలకొంది. పాత పద్ధతిని ఎన్నికల నిర్వహించుకోవచ్చు అని కోర్టు సూచించడంతో ఈ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అయితాయా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న సందర్భంగా వివిధ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాయి. గతంలో ఎవరు చేయని విధంగా బీసీ కులగణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు జీవో నైన్ జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నాయి. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఇటు టిఆర్ఎస్ అటు బిజెపి లో కూడా స్థానిక సమరంలో తమ సత్తా ఏమిటో చూపించాలని ప్రయత్నిస్తున్నాయి.

ఎన్నికలపై బీజేపీ బీఆర్ఎస్ కు తలో దారిలో ఉన్నాయి. ఈ రెండు పార్టీలో కొన్నింటికి అభ్యర్థులు ఎక్కువైతే మరికొన్నింటికీ అభ్యర్థులు అసలే లేరని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలు వస్తాయి కాబట్టి అవి ఎన్నికల్లో కచ్చితంగా గట్టి పోటీ ఇవ్వాలని బిజెపి టిఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మరొకసారి సత్తా చాటి ఆధిపత్యం నిలబెట్టుకుంటే పార్టీకి మరింత మేలు జరుగుతుందని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నా రు. అన్ని నగర పంచాయతీ మున్సిపాలిటీలలో ఎన్నికలు జరుగుతాయి కాబట్టి రాజకీయ పార్టీ నాయకులు అభ్యర్థిలో ఎంపికపై వివాహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. ఏదేమైనా స్థానిక సంస్థల సమరంపై సర్వత్ర ఆసక్తి నెలకొని ఉంది.

# కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకోండి

- సీసీఐ కె నేరుగా పత్తి విక్రయించండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టేక్మాల్, అక్టోబర్ 18 (జనం సాక్షి)**
పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని బర్దిపూర్ లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. జిల్లా లో మొత్తం 25939 మంది రైతులు 34903 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని అంచనా వేశారన్నారు. జిల్లా లో సిద్ధార్థ జిన్నింగ్ మిల్ పాపన్నపేట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పత్తి ధరలు పింజరకం బీబీ మోడ్ 8110, గా పింజరకము బిబి స్పెషల్ 8060 గా, పింజరకము ఎం ఇ సి హెచ్ 8010 గా ఉన్నాయన్నారు. ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల న్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు ఏఎంసీ ల వారీగా లోకల్ కమిటీలను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు.లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ సక్సెస్



**జడ్చర్లలో బిసి బంద్ సక్సెస్**

**జడ్చర్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** జడ్చర్ల బీసీ జేఏసీ నాయకులు శనివారం నిర్వహించిన బంద్ కార్యక్రమం విజయవంతం అయింది. బీసీ జేఏసీ కన్వీనర్, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాల నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల సిగ్నల్ గడ్డ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి వ్యాపార సముదాయాలను, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను బంద్ చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు బాల వర్ధన్ గౌడ్, నడిమింటి శ్రీనివాస్, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, తెలుగు సత్తయ్య, బాగి కృష్ణయ్య, జహంగీర్, మాజీ సర్పంచ్ రేణుకమ్మ, పిట్టల మురళి, జక్కా చంద్రమోహన్, రమేష్, శ్రీనివాస్ యాదవ్, వడ్లని శేఖర్, నిరంజన్, నర్సింలు, విజయ్, జంగయ్య, బాలరాజు, శేఖర్, జహంగీర్ పాషా, కరాటే శ్రీను, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి బందు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, నాయకులు శివకుమార్, కృష్ణయ్య, నర్సింలు, కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

**బిజెపి ద్వంద్వ వైఖరిని ఖండించాలి**



**వీపనగండ్ల అక్టోబర్ 18 (జనం సాక్షి)**

నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్,కొత్తకోట భాస్కర్ , పొచమోని తిరుపతయ్య, సత్తూరు భాస్కర్ గౌడ్, మండ్ల రాముడ, పొచమొని మల్లేష్,జలకం నితీష్, తడకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు**

**- బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 18 జనం సాక్షి**

రాష్ట్ర క్యాబినెట్లో 8మంది బిసి మంత్రులు ఉండాలి,కానీ ముగ్గురు బిసి మంత్రులే ఉన్నారని,కాంగ్రెస్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని,బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల బందుకు పిలుపునివ్వడంతో భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిలో ర్యాలీగా వెళ్లి వాణిజ్య,వర్తక సంస్థలు, రోడ్డు రవాణా,విద్యాసంస్థలు, షాపింగ్ మాల్‌లో బందుకు సహకరిం చమని కోరారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు,మాజీ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,చిత్తారి ప్రభాకర్,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు, కదిరే మధ, జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,నవీన్, అరవింద్,విజయ్,రాయన్న సాగర్,మధుసూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు ఉపేందర్, అంజి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రాజు,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య శివ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



**ఉప్పునుంతల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్**



**ఉప్పునుంతల జనం సాక్షి :** ఉప్పునుంతల మండల కేంద్రంలోని బీసీ కాలనీ నుండి పోచమ్మ చౌరస్తా మీదుగా,అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన రహదారుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించారు.

**మల్దకల్‌లో బంద్ ప్రశాంతం**



**మల్దకల్ అక్టోబర్ 18 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశాలతో మల్దకల్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి బీసీ బందు విజయవంతంగా ముగిసింది. ధర్నాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ రాముడు,మాజీ ఎంపీపీ గోవిందు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుర్ర నాగన్న,రాజశేఖర్, అమృత్ కుమార్, మోగిలన్న,పూజారి తిమ్మప్ప,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

**రాజాపూర్, అక్టోబర్ 18(జనంసాక్షి) :** రాజాపూర్ మండల కేంద్రంలో బీసీ బంద్ జె ఎసికి సంపూర్ణ మద్దతు లభించింది. అన్ని సంబండ వర్గాలు, అన్ని కుల సంఘాలు , అన్ని పార్టీల నాయకులు, ఎస్సీ,ఎస్టీ, మైనా ర్టీ, రెడ్డి లు కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు ప్రకటించారు. యాదవ సఘం నాయకులు, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ ,కృష్ణయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు రామకృష్ణ, వనపర్తి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.






**కాంగ్రెస్, సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బంద్**

**వీపనగండ్ల, అక్టోబర్ 19 (జనం సాక్షి )**

మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో పాత బ్యాంక్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీరయ్య,సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, మండల నాయకులు రవీందర్ రెడ్డి మాట్లాడారు. సిపిఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ గౌడ్,విష్ణు, గోపి,రాజశేఖర్, మహేష్, బాల పీరు, సిపిఎం వెంకటేష్ గౌడ్, వెంకన్న, నవీన్, శీను తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణలో బంద్ విజయవంతం**



**కృష్ణ, అక్టోబర్ 18 (జనం సాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధనకై కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ టైరోడ్‌లో జరిగిన బంద్ విజయవంతంగా జరిగింది. అఖిల పక్ష నాయకులు, అమర్ దీక్షిత్ కుమార్, కున్సీ రాజప్ప గౌడ్ , వాకిటి లక్ష్మీ నారాయణ, కృష్ణ మూర్తి, సీనియర్ నాయకులు, గురుజల్ శివరాజ్ పాటిల్, సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ డీవిజన్ నాయకులు ఖాన్ దొడ్డి ఆనంద్, ఎఐయుకెఎస్ మండల లక్ష్మణ, తాయప్ప, మాజీ సర్పంచ్ చెవిటోళ్ళ అంమ్రేష, నల్లే నరసప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు తేజబోడి, మజ్జిగ సురేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్, కున్సీ మ్యాకల్ భీమ్, చెవిటోల్ల సురేష్, బోయ శంకర్ నాయక్, వెంకటేష్, మాజీ వాకిటి మల్లేష్ ,మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమణి తిమ్మప్ప మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్ సీనియర్ నాయకులు శ్రీ మహదేవ్ , హిందూపురం ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్, శంకరప్ప కుమ్మరి తిమ్మప్ప, ఆంజనేయులు, బుడ్డమూల్ల బాలు ఆత్కూర్ వీరేష్ తదితరులు, పాల్గొన్నారు.

**బిజెపి నిరసన**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18(జనం సాక్షి):**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా ను నిరసిస్తూ బీజేపీ నాయకులు నారాయణపేట మండలం కోట కొండ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కేంచె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు.





**బీసీ రిజర్వేషన్ అమలుపరచాలి : శివరాజ్ పటేల్**

**కృష్ణ, అక్టోబర్ 18 (జనం సాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పటేల్ అన్నారు. మండలం గుడేబల్లూర్ గ్రామ టై రోడ్‌లో వారు మాట్లాడారు. మండల నాయకులు శివప్ప, మ్యాకల్ భీమ్, శంకర్, అమ్రేష్, మాలింగా, శంకరప్ప, సంతోష్, సురేష్, వెంకటేష్, తదితరులు, పాల్గొన్నారు.

**బీసీ బంద్ సంపూర్ణం**



**మక్తల్, అక్టోబర్ 18 (జనంసాక్షి)**

బీసీలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల కోసం తలపెట్టిన బంద్ మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు రామాంజనేయులు గౌడ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష నాయకుల బంద్ విజయవంతమైంది. మానవ హక్కుల సంఘం కార్యకర్త మద్దిలేటి, ఎఐకేయమ్ఎస్ జిల్లా నాయకులు కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి : వెంకటేశ్వర్లు**



**మానవపాడు, అక్టోబర్ 18 (జనం సాక్షి)**

మానవపాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అలంపూర్ జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ కురువ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్ కోసం అన్ని కులాల మద్దతుతో చేపట్టిన బంధు సంపూర్ణంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మానవపాడు అధ్యక్షుడు కాశపోగు శేఖర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ రెడ్డి, కొర్విపాడు మధు, నాగరాజు, ప్రభాకర్, బోరవెల్లి మద్దిలేటి, బూడిదపాడు రమేష్, చిన్న రాముడు, మైనార్టీ నాయకుడు మాలిక్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

**పేట బంద్ ప్రశాంతం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18(జనం సాక్షి):** జిల్లా కేంద్రంలో బీసీ సంఘాలు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బీసీ బందుకు బంద్ ప్రశాంతంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ తరఫున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాముల యాదవ్ బందులో పాల్గొని మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా నారాయణపేట పట్టణంలో విద్యా వ్యాపార వాణిజ్య సంస్థలు మూత పడ్డాయి.



# తెలంగాణ బంద్ ఎవరిపై పోరాటం ...?

## ◆ కేంద్రంపైనా...రాష్ట్రం పైనా...? ◆ అయోమయానికి గురి అవుతున్న ప్రజలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18(జనం సాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం శనివారం బీసీ జెఏసి నిర్వహిసిన రాష్ట్ర బంద్ పోరాటం ఎవరిపై చేస్తున్నారని అంతుపట్టక ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు.రాష్ట్ర బంద్ ఎవరిపై పోరాటం చేస్తున్నట్లు? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. 42% శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు బంద్ చేపట్టాయి. దానికి కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ బీజేపీ, సీపీఐ-సీపీఎం సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.అన్ని పార్టీలు సపోర్ట్ చేస్తే మరి బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతోంది.అనే విషయం అర్థం కాక ప్రజలు తలలు పట్టు కొంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాలనినీ ముందుగా అసెంబ్లో తీర్మానం చేసి బిల్లు తీసుకువచ్చింది. ఆ బిల్లుకు బి ఆర్ ఎస్,బిజెపి,వామపక్షాలు, ఎంఐఎం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. బిల్లును



రాష్ట్రపతి,గవర్నర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం పంపించింది. అయితే ఆ బిల్లు పెండింగ్ లో ఉంది.స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు విధిస్తూ కోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దాంతో బిల్లీ గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే గవర్నర్ నిర్ణయం తెలుసుకోకుండానే 42 రిజర్వేషన్లు అమలు చేయాలని జీఓ 9నీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. దాంతో కొందరు 9 జీ ఓ ను సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్లడంతో కోర్టు స్టే ఇచ్చింది. హై కోర్టు స్టేను యోగించాలని ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళితే అక్కడా చుక్కెదురు అయింది. దాంతో బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ కు పిలుపు ఇచ్చింది. దాంతో అధికార కాంగ్రెస్ తో పాటు బీజేపీ, బిఆర్ఎస్ అన్ని పార్టీలు మద్దతు పలికి బంద్‌లో పాల్గొన్నాయి. ఈ నేపధ్యంలో ప్రధానంగా రిజర్వేషన్లకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డు పడుతున్నాదని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది.బిజెపి దానిని తప్పి కొడుతూ సరైన ఫార్మాట్‌లో జీఓ తీసుకు రాకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతున్నదని బిజెపి నాయకులు వాదిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వానికా? రాష్ట్ర ప్రభుత్వానికా? అసలు ఈ పోరాటం ఎవరిపై అని ప్రజలు అయోమయానికి గురి అవుతున్నారు. ఈ బంద్ ఎలా ఉందంటే అందరూ కోమటోల్లే మరి కోడి ఎక్కడ పాయె అన్నట్లుందనీ విమర్శిస్తున్నారు. అందరూ బీసీ రిజర్వేషన్ కోసం పోరాడితే మరి ఇచ్చే వారెవరు ఎవరని ప్రశ్నిస్తున్నారు. చివరకు ఈ రాజకీయ చదరంగంలో బీసీలు పావులు అవుతున్నారని మేధావులు వాపోతున్నారు.



## భక్తులతో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**మల్దకల్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం అభిషేకాలు,ప్రత్యేక పూజలు, నివేదన అనంతరం మల్దకల్ యూనియన్ బ్యాంక్ దగ్గర బయోమెట్రిక్స్ ఏర్పాటు చేసుకుని పేమెంట్స్ చేస్తున్న మల్దకల్ నర్సింహులు,పెదొడ్డి నరసింహులు,తాటికుంట నరసింహులు అనే భక్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు, చంద్రశేఖర్ రావు,యూనియన్ బ్యాంకు సిబ్బంది అర్చకులు రవిఆచారి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ‘కల్వర్ట్ మూసినా అధికారులకు పట్టదా ?’కు స్పందించిన అధికారులు







**రాజాపూర్, అక్టోబర్ 18(జనంసాక్షి) :** జనంసాక్షి పత్రికలో ‘కల్వర్ట్ మూసినా అధికారులకు పట్టదా ?’ అనే వార్తకు స్పందించిన హైవే అథారిటీ అధికారులు. వివరాల్లోకి వెలితే రంగారెడ్డిగూడ గ్రామ జాతీయ రహదారి ముఖ్య కూడలిలో నిత్యం జనాలు వెళ్ళే దారిలో వర్షం నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది, పక్కనే ఉన్న దేవాలయం దగ్గర మురుగు నీరు, ఆ నీటిలో నే విద్యుత్ ట్రాన్సఫార్మర్. దీనికి కారణం వర్షం నీరు వెళ్ళే కల్వర్ట్ మట్టితో మూసుకుని పోవడం. అనే కథనం జనంసాక్షి దినపత్రికలో శనివారం రావడంతో హుటాహుటిన హైవే అథారిటీ అధికారులు కల్వర్ట్‌ను శుభ్రంచేసి, జేసీబీ తో నీరు పోయే మార్గాన్ని శుభ్రం చేసారు. దీంతో రోడ్డు పై నీరు నిలువ కుండా కల్వర్ట్ నుండి పారుతుంది.

## ఉప్పునుంతల తాసిల్దారుగా అద్దంకి సునీత



**- ప్రజ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా**

**ఉప్పునుంతల జనం సాక్షి :** ఉప్పునుంతల మండల తహసీల్దార్‌గా అద్దంకి సునీత శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో 45 రోజులపాటు ఉప్పునుంతల ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై చారకొండ మండలానికి వెళ్లి, తాజాగా తిరిగి బదిలీపై ఉప్పునుంతల మండలానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ
మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. ప్రభుత్వ పథకాల ప్రజల్లోకి తీసుకెళ్లి అమలు చేయడంలో కృషి చేస్తానని ఆమె అన్నారు నూతన తాసిల్దార్ కు ఆఫీస్ సిబ్బంది ఘనంగా స్వాగ్తం పలికారు ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్ పర్సు నాయక్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 18 :** చేర్యాల డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మంతెన చంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కదుదూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా



బేజాడి అంజిరెడ్డి, ఉపాధ్య క్షులుగా ఉప్పల అశోక్ రాజు, కోశాధికారిగా మలిపెద్ది బాలలింగం సహాయ కార్యదర్శిగా గదరాజు రాజు, తాడూరి లింగం, సలహాదారులుగా పిల్లి ఆనంద్ ను శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీడియా హక్కుల పరిరక్షణకు, మీడియా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేయడంతో పాటు చేర్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## దుబ్బాక సిద్ధవ్వ కు 50 కిలోల బియ్యం అందజేసిన ‘జింకల’

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 18 :** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దుబ్బాక సిద్ధవ్వ మృతిచెందగా విష యం తెలుసుకున్న విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు జింకల పర్వతాలు యాదవ్ శనివారం వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్య ం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పర్వతాలు ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## పెద్ద చెరువు అలుగు లికేజీని నిర్మూలించండి

### అలుగు వద్ద రైతుల నిరసన

**శివ్వంపేట అక్టోబర్ 18 జనంసాక్షి:**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శివ్వంపేట పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగులు పారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇదంతా బాగానే ఉన్నా పూర్తి గా నిండిన చెరువు నీరంతా అలుగుల రాయి కట్టడం సందుల నుండి లికేజీ తోపాటు ఒక బుంగతో ఏర్పడి నీరంతా వృధాగా పోతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని శనివారం రైతులు చెరువు అలుగు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన నిర్వహించారు. శివ్వంపేట పెద్ద చెరువు అలుగుల నుండి లికేజిల అవుతున్న ఇరిగేషన్ ఏఈ సునీతా ఇంతవరకు చెరువును సందర్శించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో నీళ్లుంటేనే భూగర్భ జలాలు పెరిగి, బోరు బావుల నుండి పుష్కలంగా నీళ్ళొస్తాయని ఉదరగొట్టే ఉపన్యాసాలిచ్చే ఇరిగేషన్ అధికారులకు శివ్వంపేట చెరువు అలుగు లికేజి



అవుతున్న ఎందుకు మీ కంటికి కనిపించడం లేదని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. మండల కేంద్రమైన శివ్వంపేట చెరువునే పట్టించుకోవడం లేదంటే మిగతా గ్రామాలలోని చెరువులు, కుంటల దుస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు భారీగా నిండిన గాని మండల ఇరిగేషన్ ఏఈ సునీతా ఏఒక్క చెరువును గానీ, కుంటను సందర్శించక పోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అధికారుల తీరు వల్లనే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మిగతా రైతులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి, శివ్వంపేట పెద్ద చెరువు లికేజీ తో వృధాగా పోతున్నా చెరువు నీటిని అరికట్టి, రైతులకు న్యాయం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ అలీ, సుశీల, సురేష్ నాయక్, కర్రె మైసయ్య, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బిసి బంద్



**వెల్దండ అక్టోబర్ 18 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో బీసీ బంద్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘాలు బంద్ చేపట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా బీసీ బందు ప్రశాంతంగా కొనసాగింది. బీసీ సంఘం నేతలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధించి బీసీల కళ నెరవేర్చుకోవడానికి ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఉద్యమంలోకి రావాలని తెలియజేశారు. అనంతరం మండల కేంద్రం లోని అన్ని షాపులను బందు చేయించి అన్ని పాఠశాలలను మూసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, పోచమ్మ గడ్డ తండా మాజీ ఉపసర్పంచ్ రాజు, నరసింహ, వెంకటరమణ, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మాజీ వార్డు మెంబర్ జంగిలి ప్రసాద్, యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్, జంగిలి ఆనంద్, పిల్లి శ్రీను, సప్పిడి మల్లేష్,బిట్టి సైదులు, మంగళగిరి శ్రీను, కంఠం శ్రావణ్ కుమార్, కట్ట అనిల్ కుమార్, ఈదులపల్లి శ్రీనివాస్, మహేష్, కొప్పు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన**



**ఉర్కొండ అక్టోబర్ 18, (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల రహదారిపై బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో రాష్ట్ర బంద్ కార్యక్రమం సంపూర్ణంగా కొనసాగింది. మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని మండలంలోని పాఠశాలలు, ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ చేయించారు.



**నర్వ మండల కేంద్రంలో** అంబేద్కర్ కూడలిలో నర్వ బీసీసంఘం అధ్యక్షులు సుధీర్ అధ్యక్షతన బీసీ బందుకు మండల అన్నికుల సంగాల ముఖ్య నాయకులు పాల్గొని బందుకు పూర్తి మద్దతును తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ చెన్నయ్య సాగర్ మాట్లాడారు. లక్ష్మణ్ గౌడ్,అయ్యన్న నాయకులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

**బీసీలపై కేంద్రానికి చిత్తశుద్ధి లేదు**

**-కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**సిద్ధిపేట బ్యూరో (జనంసాక్షి)**
కేంద్రానికి బీసీలపై చిత్తశుద్ధి లేదు అని బిసి కులాలు ఎదగాలని మోడీకి బీజేపీకి లేదు అని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జీఏసీ ఇచ్చిన బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించి కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ , పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడారు. కార్యక్రమంలో ముద్దం లక్ష్మి ,గంప మహేందర్ రావు, బొమ్మల



యాదగిరి, గ్యాదరి మధు, ఖలీముద్దీన్, మార్గ సతీష్ గౌడ్, గోపికృష్ణ దాస్, అంజయ్య, గయాజుద్దీన్,రాషద్ లతీఫ్ సాయి, ప్రతాప్, సలీం తో పాటు నాయకులు పాల్గొన్నారు.

**బిసి రిజర్వేషన్‌పై చిత్త శుద్ధి లేని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు**

**- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్**



**రేగోడు, అక్టోబర్18 (జనంసాక్షి):** బిసి రిజర్వేషన్‌పై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేదని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ అన్నారు. రేగోడ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్బంగా మండల బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ మండల పార్టీ నాయకులతో కలిసి బంద్ నిర్వహించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు గొల్ల గోపాల కృష్ణ,మాజీ ఏయంసి డైరెక్టర్ భూం రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,మాజీ మండల కో ఆప్షన్ మోహిజ్ పటేల్,మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు,మాజీ సర్పంచ్ లు నర్సింలు, తుకారాం నాయక్,గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్,నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలకతీతంగా ధర్నా రాస్తారోకో**

**చిన్నశంకరంపేట అక్టోబర్18 (జనం సాక్షి)**
స్థానిక సంస్థ ఎన్నికల్లో42 శాతం బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటూ రాష్ట్రవ్యాప్తం బీసీ బంద్ భాగంగా పార్టీలకు అతీతంగా చిన్నశంకరం పేట మండలంలోని పట్టణంలోని వాణిజ్య వ్యాపార, హోటల్లు సంపూర్ణంగా బంద్ నిర్వహించారు, ఈ బంద్ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు. మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని చేగుంట మెదక్ స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీలకతీతంగా ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**చారకొండలో బంద్ ప్రశాంతం**

**- జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన**



**చారకొండ,అక్టోబర్ 18 (జనంసాక్షి)**
బీసీలకు 42% రిజర్వేషన్ చట్టబద్ధత సాధించేందుకు తలపెట్టిన బీసీ బంద్ కు బీసీ (జెఏసి) మండలంలోని వివిధ రాజకీయ రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,కుల సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌లో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో పాటు జూపల్లి తదితర గ్రామాలలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు బందు చేసి బందులో భాగస్వామ్యం అయినారు.బీసీ జేఏసీ తలపెట్టిన బంద్‌లో వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,కుల సంఘాలు పాల్గొని బీసీలకు 42% చట్టసభలో రాజకీయంగా అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎరుకల గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పానుగంటి అంజయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జె యాదయ్య గౌడ్, గుండె యాదగిరి గౌడ్, కొండల్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీను,జేఏసీ నాయకులు చింతపల్లి అశోక్ గౌడ్, గుండె వెంకటయ్య( జన పండు )ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు చారకొండ చంద్రశేఖర్ మహారాజ్,లంబాడి హక్కల పోరాట సమితి నాయకులు సాయి,డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కేశముని శంకర్,సిపిఐ నాయకులు అశోక్,నాయకులుఆర్మీ యాదయ్య గౌడ్,కూకుడాల శ్రీను,జెసిబి వెంకటయ్య,నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు బొల్లంపల్లి సత్యనారాయణ,పెద్దాపురం వెంకటయ్య, మండల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండలో బీసీ బంద్ విజయవంతం**



**వెల్దండ అక్టోబర్ 18 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడంలో భాగంగా శనివారం వెల్దండ చౌవరస్తాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పురుషోత్తం చారి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, మాజీ ఎంపిటిసి లింగం, మాజీ ఎంపిటిసి భీమయ్యగౌడ్ బిజెపి మండల అధ్యక్షులు కుర్మిద్దె యాదగిరి,పిల్లి దేవేందర్,బిఆర్ఎస్ యువ నాయకులు సిర్సనగండ్ల శేఖర్, జంగిలి ప్రసాద్,వత్యావత్ రాజు నాయక్, మంగళగిరి శ్రీను, బస్నమోని శ్రీను పిల్లి శ్రీను ,రఘు గౌడ్, రామకృష్ణ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే**

**కృష్ణ, అక్టోబర్ 18 (జనం సాక్షి):**
రాష్ట్ర బీజేపీ శాఖ పిలుపు మేరకు బీసీ లకు మద్దత్తుగ బీజేపీ మాగనూర్, క్రిష్ణ ఉమ్మడి మండల శాఖ సంపూర్ణ మద్దత్తుగా ఉంటుందని ఉమ్మడి మండల అధ్యక్షుడు నల్లే నరసప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నరసప్ప జాతీయ కౌన్సిల్ సభ్యుల అమర్ కుమార్ దీక్షిత్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్ ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్ మాజీ అధ్యక్షులు అప్ప జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర కరిమణి తిమ్మప్ప మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్ సీనియర్ నాయకులు శ్రీ మహదేవ్ , హిందూపురం ఆంజనేయులు మండల కోశాధికారి ప్రకాశయ్య మాజీ ఉపసర్పంచ్ లో శంకరప్ప కుమ్మరి తిమ్మప్ప భూత అధ్యక్షులు ఆంజనేయులు బుడ్డమూల బాలు ఆత్మూర్ వీరేష్, తదితరులు, పాల్గొన్నారు.

**బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి**

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు**





**గట్టు, అక్టోబర్ 18 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గట్టు మండల కేంద్రంలో డిమాండ్ చేశారు. బిసి జేఏసీ అఖిలపక్షం ప్రజా సంఘాలకు మద్దతుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గట్టు వాసు,వెంకట్రాములు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు,శివన్న, శ్రీనాథ్, రాయపురం నరసింహులు,రఘుపతి, సురేష్,రాముడు, వీరేష్,మల్లేష్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి**

**భూత్పూర్ అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతమైంది. బంద్ సందర్భంగా బీసీ సంఘాలు, నాయకులు,బిజెపి,కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని బీసీల హక్కుల కోసం తమ సంకల్పాన్ని చాటారు. ఈ సందర్భంగా బీసీ యువజన నాయకులు మాట్లాడుతూ మన ఐక్యతే మన బలం. మన బలం ద్వారానే బీసీ జెండా ఎగరబెట్టగలుగుతాం అని చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బీసీలకు న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి







- టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 18 (జనం సాక్షి)**

బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బంద్ సంగారెడ్డి పట్టణంలో ప్రశాంతం వివిధ వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేశారు బీసీ బందుకు మద్దతుగా టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మద్దతు పలికి సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన దీక్షలో పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వమని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు జూలకంటి ఆంజనేయులు, తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, ప్రభు గౌడ్ కిరణ్ గౌడ్ , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో... :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ బిసి బంద్ విజయవంతంగా ముగిసింది. కొండాపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకం విటల్, ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి, బి.నగేష్ ముదిరాజ్ సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సమక్షంలో కొండాపూర్ మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ప్రజాప్రతినిదులు మల్కాపూర్ చౌరస్తా నుంచి సంగారెడ్డి వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీగా బయలుదేరి బందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏం ,విట్టల్ మండల పార్టీ అధ్యక్షులు, కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు,బి నగేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ తెలంగాణ బందులో పాల్గొనడం విడ్డూరంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఢిల్లీలో ఉన్న భాజపా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ గౌడ్, బాలా గౌడ్, నజురుద్దీన్ పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో.. :** మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తొగర్ పల్లి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపులు, స్కూల్ బంద్ చేయడం జరిగింది. కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్, మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీ లకు 42శాంతం కల్పించింది. బీసీల నోటికాడి బుక్క ను లాక్కోవడం సరి కాదని తప్పకుండా 42% రిజర్వేషన్ లు సాధించే వరకు మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమం లో కిషన్ రావు పంతులు, షరీఫ్, షబ్బీర్,శ్రీను, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**బుదేరాలో...** మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ అధ్యక్షతన బీసీ బందు మండల కేంద్రమైన బుదేరా చౌరస్తాలోని జాతీయ రహదారిపై నిర్వహించిన బీసీ బందు విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్, మండల సీనియర్ నాయకులు కుతుబుద్దిన్, బండారి పాండు, పెద్ద గోపులారం బాగన్న, గొర్రె గట్టు విట్టల్, రాజేందర్, ఆంజనేయులు, చిన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో...** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర బంద్ పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి రాస్తారోకో చేయడం జరిగింది. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, బిసి సంఘం నాయకులు బీరయ్య కురుమ, ప్రభు గౌడ్ ,అశోక్ సార్,యాదగిరి,నక్క నాగరాజ్ గౌడ్, పోచారం రాములు,కూన వేణు ,వీరన్న పాటిల్, సాయి భాష పాల్గొన్నారు.

**సదాశివపేటలో... :** సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు బీసీ బందులో పాల్గొన్నారు. పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చీల మల్లన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు అన్నారు. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల శివ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సామెల్,పట్టణ యుత అధ్యక్షుడు నాని,నాయకులు ముద్ద నాగనాథ్, సాయికుమార్, అక్బర్ హుస్సేన్,మోబిన్, సలావుద్దీన్, నాసిర్,ఖాజా,నరేష్ గౌడ్,సోము, పాండు నాయక్,నర్సింలు,విజయ్,జబ్బర్ పాల్గొన్నారు.

**న్యాల్ కల్‌లో... :** కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసి, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని జిల్లా, మండల బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీసీ సంఘాల నేత జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు చేపట్టిన..'తెలంగాణ రాష్ట్ర బంద్" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన న్యాల్ కల్ లో "బంద్" నిర్వహించారు. సంఘం జిల్లా, మండల నాయకులు శివరాజ్, మారుతి యాదవ్, మల్లేష్, ఓంకార్, శివరాజ్ లు పాల్గొని బీసీ డిక్లరేషన్ అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై నిలదీశారు. విపక్ష పార్టీ నాయకులు, సంఘం శ్రేణులు సతీష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఆసిఫ్, బీరప్ప, అశోక్, విష్ణు, నరసప్ప, లవేష్ పాటిల్, రాజు, పాండు, తదితరులు పాల్గొన్నారు.







**హత్నూరలో...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్రంలో ఆమోదానికి నోచుకోక పోగా సుప్రీంకోర్టులో చుక్కెదురైన ఘటనను నిరసిస్తూ రాష్ట్ర బిసి సంఘం పిలుపునిచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ శనివారం హత్నూర మండలంలో వినూత్నంగా కొనసాగింది.బిసి సంక్షేమ సంఘం మండలాద్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ,బిఆర్ ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతుగా నిలిచారు.రిజర్వేషన్ బిల్లు సాధనే ధ్యేయంగా బిసి వాదాన్ని బలంగా ముందుకు తీసుకుపోయి తమ ఆకాంక్షను చాటి చెప్పాల్సిన బిసి నాయకులు వారి వారి పార్టీలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తాయి.పరిశ్రమలు, విద్యాలయాలు, వ్యాపార సముదాయాలు మూసివేయించడం మొదలుకొని ప్రధాన రహదారుల గుండా చేపట్టిన ర్యాలీలు సైతం వివిధ పార్టీల నాయకులు గ్రూపులుగా విడిపోయి నిర్వహించిన తీరు బిసి బంద్ లా గాకుండా పార్టీల కార్యక్రమంలా కనిపించాయి.







## వార్షిక తనిఖీలో భాగంగా ఎస్పీ ఆఫీస్ శుభ్రం

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 19(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్‌ని డిపిఓ బిల్డింగ్‌ని, ఎస్పీ ఆఫీస్ పరిసరాలను వివిధ సామాగ్రిని అన్నింటిని జిల్లా పోలీస్ సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్బిసిఐ కనకయ్య, ఆర్ఐ జగన్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని ఎస్పీ ఆఫీస్‌ని పరిశుభ్రంగా చేయడం జరిగింది.

## అందరికీ టీకాలు అందాలి

**- ఉప్పునుంతల వైద్య అధికారిని డాక్టర్ స్వప్న**



**ఉప్పునుంతల, జనం సాక్షి :** అర్హులైన ప్రతి ఒక్కరికి సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు అందాలని వైద్య అధికారులు డాక్టర్ స్వప్న అన్నారు మండల పరిధిలోని జయరాం తండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాక్సిన్ క్యారియర్‌లో నిల్వ ఉంచిన టీకాలను పరిశీలించడం జరిగిందని టీకా లబ్ధిదారుల వివరాలను పరిశీలించి ప్రతి ఒక్కరికి టీకాలు అందే విధంగా ప్రణాళిక చేసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వైద్య సిబ్బందిని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో మధు నాయక్, ఏఎన్ఎం దేవి, వీణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**వెల్దండ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని రాచూరు తండాకు చెందిన వర్త్యావత్ ఫకీరాకు చెందిన ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై శనివారం ఉదయం 7:30 నిమిషాల సమయంలో మృతి చెందడం జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం వ్యవసాయ పొలంలో పశువులను మేపుతున్నాడు. గడ్డిమేస్తూ వెళ్లిన ఆవు కరెంటు వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఎద్దు విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలియజేయడం జరిగింది. ఫకీరా ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.





# నిరభ్యంతరంగా అభిప్రాయాలు తెలుపండి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాల సేకరణ**
**ముఖ్యమంత్రి ఉద్దేశాన్ని సైతం తీసుకున్నాం**
**: ఎఐసిసి పరిశీలకుడు ఎం.నారాయణ స్వామి**

**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** పార్టీ ఉంటేనే మనం ఉంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్థానిక డిసిసి కార్యాలయం లో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసిసి అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియలో భాగంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మహబూబ్ నగర్ గ్రామీణ మండలం, అర్బన్ హన్వాడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు శనివారం డిసిసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నాయ కులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుల నియామాక ప్రక్రియ చేపట్టిందని అన్నారు. ఎఐసిసి ఆదేశానుసారం అబ్జర్వర్స్ మన జిల్లాకు వచ్చారని, స్థానిక నాయకుల సూచనలు, సలహా లను తీసుకుని ఈ నెల 21 వ తేదిన ప్రతి జిల్లా నుంచి 6గురు సభ్యులను ఎంపిక చేసి ఎఐసిసికి అందజేస్తారని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, అలాగే జిల్లా పరిషత్ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు ముందు న్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని పార్టీని ఎవరు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలరో, ఎవరు డిసిసి అధ్యక్షుడిగా ఉంటే పార్టీ పటిష్టంగా ఉంటు ందో మనం గ్రహించుకుని పేరును ఎఐసిసి పంపించిన అబ్జర్వర్స్‌కు తెలియజేయాలని చెప్పారు. పార్టీ బలంగా నిలబడగలిగితేనే మనం నిలబడగలం అనే సత్యాన్ని గ్రహించి, ప్రజా స్వామ్య బద్ధంగా ఎవరి ఉద్దేశాలు వాళ్ళు అబ్జర్వ ర్స్ కు చెప్పవచ్చు అని స్పష్టం చేశారు. అనంతరం ఎఐసిసి పరిశీలకుడు ఎమ్మెల్సీ ఎం. నారాయణ స్వామి మాట్లాడుతూ నారాయణ పేట డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం స్వయంగా ముఖ్యమంత్రి ఫోన్ ద్వారా సంప్రదించి అభిప్రాయం తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కూడా తన అభిప్రాయాన్ని స్వయంగా వచ్చి తెలియజేశారని చెప్పారు. ఎవ్వరూ ఎలాంటి అపోహలకు పోకుండా మీమీ ఉద్దేశాలను తెలియజేయాలని




చెప్పారు. ఎఐసిసి నుంచి వచ్చిన అబ్జర్వర్స్ డిసిసి కార్యాలయం లో ముందుగా అర్బన్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని తద్వారా వివి కన్వెన్షన్ హాల్ లో మహబూబ్ నగర్ గ్రామీణ మండలం, హన్వాడ మండలానికి చెందిన నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ నెల 21 తేది నాడు ఎఐసిసికి 6 గురు సభ్యుల పేర్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అబ్జర్వర్ ఉజ్మ షాకీర్, మెట్ట సాయి కుమార్, ఓబేదుల్లా కొత్వాల్, జి.మధుసూదన్ రెడ్డి, సంజీవ్ ముదిరాజ్, హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, లక్ష్మణ్ యాదవ్, నర్సింహ్మారెడ్డి, వసంత, మన్నె జీవన్ రెడ్డి, చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, రాధా అమర్ , హన్వాడ అధ్యక్షులు వి.మహేందర్ , ఫయాజ్, అజ్మత్ అలి అవేజ్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో .. వ్యక్తి మృతి

**పాపన్నపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా ఆరేపల్లిలో శనివారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన మష్కరి లక్ష్మయ్య (57) వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు.ఇతనికి ఇద్దరు భార్యలున్నారు. ఇటీవల కొంతకాలంగా మద్యానికి బానిసగా మారడంతో ఇంట్లో తరచూ చిన్న పాటి గొడవలు జరుగుతున్నాయి.లక్ష్మయ్య ఈనెల 16 న మద్యం సేవించి ఇంటికి రాగా మద్యం తాగొద్దని కుటుంబీకులు చెప్పడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.గుర్తు తెలియని పురుగు మందు సేవించి ఇంటికి వచ్చాడు.లక్ష్మయ్య నోటి నుంచి నురగలు వస్తుండగా కుటుంబీకులు గమనించి చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్



ఆసుపత్రి కి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## నేడు కందునూల్ కు టి.చిరంజీవులు ఐఏఎస్ (బి సి ఐ ఎఫ్) చైర్మన్ రాక



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 18(జనంసాక్షి):** బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు ఆదివారం నాగర్ కర్నూలుకు వచ్చేయున్నట్లు బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాగర్ కర్నూల్ వారు శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఆయన రచించిన పుస్తకం ఇస్సా ఇజ్జతు హుకుమత్ పుస్తక పరిచయ కార్యక్రమం ఆదివారం(19-10-2025) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మైత్రి ఫంక్షన్ హాల్ హౌసింగ్ నందు జరుగునని. ఈ కార్యక్రమంలో రాజకీయ సామాజిక విశ్లేషకులు సంగిశెట్టి శ్రీనివాస్, శివార్చక విజయ్ కుమార్, రిటైర్డ్ డిఇఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్,అసిస్టెంట్ ప్రొఫెసర్ రమాదేవి, చెన్న శ్రీకాంత్ బిసిఐఎఫ్ మెంబర్ బిసి సమాజ్ మహబూబ్నగర్ శ్రీనివాస్ సాగర్, హైకోర్టు న్యాయ వాది వడ్లని శేఖర్యాదవ్, గంగనమౌని కిరణ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిజినపల్లి నాగర్ కర్నూల్ కు చెందిన కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు బిసి మేధావులు, ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈకార్యక్రమం బీసీ చైతన్య సభ నాగర్ కర్నూలు జిల్లా, 42 శాతం సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మహాత్మ జ్యోతిరావు పూలే ట్రస్టు ఫౌండర్ ఉపాధ్యాయుడు పచ్చిపాల సుబ్బయ్య తెలిపారు.

# డిసిసి అధ్యక్ష పదవికి దార భాస్కర్ దరఖాస్తు



**జడ్చర్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి టిపిసిసి కోఆర్డినేటర్ దార భాస్కర్ దరఖాస్తు దాఖలు చేశారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన డిసిసి ఎన్నికపై అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన దార భాస్కర్ డిసిసి అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఏఐసీసీ అబ్జార్వర్, కర్ణాటక ఎమ్మెల్సీ ఎం. నారాయణ స్వామి కి దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పార్టీలో క్రమశిక్షణతో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, టిపి సిసి కోఆర్డినేటర్ గా ఉన్న అనుభవంతో పార్టీ అధిష్టానం సూచనల మేరకు జిల్లా బాధ్యతను బాధ్యతాయుతంగా కొనసాగిస్తానని, పార్టీ ప్రజా ప్రతినిధుల, జిల్లా, మండల పార్టీ నాయకుల, కార్యకర్తల అందరితో కలిసి కట్టుగా పనిచేసి, పార్టీ అభివృద్ధికి కృషి చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనాన్ని ఎగురవేస్తామన్నారు.






# నాగర్ కర్నూల్‌లో బంద్ ప్రశాంతం

**నాగర్ కర్నూల్ జిల్లాలో బంద్ ప్రశాంతం**

**రోడ్డెక్కని బస్సులు**

**రద్దీతో ప్రైవేటు వాహనాలకు పెరిగిన డిమాండ్**

**42 శాతం రిజర్వేషన్ వాళ్ళు ఇచ్చే భిక్ష కాదు అది మన హక్కు**

**బీసీ రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి**

**బందుకు సంపూర్ణ సంఘీభావం తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు,బిసి జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా, సంపూర్ణంగా విజయవంతం అయ్యింది.తెల్లవారు జామునుండే జిల్లా లోని అన్ని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకున్నారు.ఈ బంద్ కు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్,మాలమహానాడు,కెవిపిఎస్, ప్రజా సంఘాలు, మేధావులు మద్దతు ప్రకటించారు.బంద్ కారణంగా అన్ని బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి.దీంతో ప్రయాణికులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇదే అదునుగా ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు అధిక డబ్బులు వసూలు చేసి ప్రయాణికులను నిలువునా దోచుకున్నారు. ఇన్నాళ్లు ఆర్టీసీ ఉచిత ప్రయాణం పథకం వల్ల బోసీ బోయిన ఆటోలకు ప్రయాణికుల రద్దీతో ప్రాధాన్యత పెరిగింది.శనివారం బంద్, మరుసటిరోజు ఆదివారం, సోమవారం దీపావళి పండుగ కావడంతో వరుస సెలవులు ఉన్నాయని సొంత ఊర్లకు వెళ్లాలనుకునే వారికి ప్రైవేట్ వాహనాల ధరలు పట్టపగలే చుక్కలు చూపించాయి.

**జిల్లా కేంద్రంలో :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు చేపట్టిన ధర్నాలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ పంపిస్తే తీర్మానాన్ని ఆమోదించకుండా తప్పించుకున్నారని మంత్రి ఎమ్మెల్యే మండిపడ్డారు.రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు నిర్వహించిన యాత్రలో రాహుల్ గాంధీ కులగనన నిర్వహించి జనాభాలో ఎవరు ఎంత శాతం ఉన్నారో వారికి అంత శాతం ఇవ్వాలని చెప్పడం జరిగిందని అన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ డిపో ముందు నిరసన మరియు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య తారా సింగ్ సిపిఎం జిల్లా నాయకులు యాదయ్య మధు కాశన్న సురేష్ మల్లికార్జున్ ధర్మయ్య సుభాష్ కురుమయ్య శివరాం రవి పాల్గొన్నారు.

**కొల్లాపూర్‌లో :** 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీసీ జేఏసీ శనివారం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కొల్లాపూర్ పట్టణంలో సంపూర్ణంగా జరిగింది.ఆర్టీసీ బస్ లు రోడ్డెక్కలేదు.ఉదయమే అఖిలపక్షం బీసీ నాయకులు డిపో వద్దకు చేరుకుని బస్ డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు.దీంతో బస్టాండ్ లో బస్సు లు లేక నిర్మాను ష్యంగా మారింది. కొల్లాపూర్ పట్టణంలో వాణిజ్య, వ్యాపార సంస్థలు, మూసి ఉంచారు. కొల్లాపూర్ నాగర్ కర్నూల్ మధ్య 167కే జాతీయ రహదారి పై ప్రైవేటు వాహనాలు సైతం తిరుగులేదు.డిపో నుంచి బస్సులు రోడ్డెక్కక పోవడంతో పెంట్ల వెల్లి, కోడేరు, పెద్ద కొత్తపల్లి మండలాల్లో బంద్ సంపూర్ణం గా కొనసాగుతుంది.దీంతో ప్రజా జీవనం స్తంభించిపోయింది.

**అచ్చంపేటలో :**

**- 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు జరిగే వరకు పోరాటం ఆగదు**



**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన బీసీ జేఏసీ బందులో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తో కలిసి బందులో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆగదని అన్నారు.పట్టణంలో బీసీ జేఏసీ బందు బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు పిలుపుమేరకు అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గంలో బంద్ విజయవంతం అయిందని అన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు జరగాలని ధర్నా నిర్వహించడం జరిగిందని,ఈ ధర్నాలో వంద మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, జంతర్ మంతర్‌లో రెండు రోజులు ధర్నా చేసినప్పటికీ రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపు లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని ఆయన అన్నారు. అఖిలపక్ష బందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ యొక్క బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బీ ఆర్ఎస్, బిజెపి, అన్ని కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కల్వకుర్తిలో: సంఘీభావం తెలిపిన మంత్రి, ఎమ్మెల్యే, మాజీఎమ్మెల్యే**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్వహిస్తున్న బందులో భాగంగా కల్వకుర్తి పట్టణం బస్ డిపో ముందు నిర్వహించిన ధర్నాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు కల్వకుర్తి శాసనసభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ ప్రత్యేక కమిషన్ వేసి దేశ చరిత్రలో చేయని కులగణను మన రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని అన్నారు. బీసీలకు 42 శాతం ఇవ్వాలని అందుకు అనుగుణంగా అసెంబ్లీలో చట్టపరంగా బిల్లు పెట్టి ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపించడం జరిగిందని గవర్నర్ కూడా రాష్ట్రపతికి పంపించడం జరిగిందని అక్కడ ఆలస్యం జరగడం వల్లనే ఇబ్బంది జరుగుతుందని తెలిపారు.పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించి ఆర్టికల్ 9 ప్రకారం లో చట్టం తీసుకురావాలని దీనికి నరేంద్ర మోడీ చొరవ చూపి ఆమోదించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు.జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈ లక్ష్య సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని, యావత్తు బిసి సమాజం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని జైపాల్ యాదవ్ తెలిపారు.అనంతరం బీసీలంతా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు బాబుదేవ్, నరసింహులు, బీసీ నాయకులు గోపాల్,శేఖర్,దామోదర్ గౌడ్,సదానందం గౌడ్,పాండు గౌడు, నాపమల్లయ్య,చిక్కొండ వెంకటయ్య, తాళ్ల సురేష్, జమ్ముల శ్రీకాంత్, నాని, జంగయ్య,అధిక సంఖ్యలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఊర్కొండ:** మండల కేంద్రంలో తెలంగాణ బంద్ ప్రశాంతంగా ముగిసింది.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయని ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బీసీ జేఏసీ నాయకులు హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల రహదారిపై బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో రాష్ట్ర బంద్ కార్యక్రమం సంపూర్ణంగా కొనసాగింది. మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని మండలంలోని పాఠశాలలు, ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ చేయించారు.అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ బిసి బంద్ కార్యక్రమం విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎప్పటి నుండో ప్రచారంలో ఉందని, కొందరు నాయకులు దీనిని కావాలనే నానబెట్టారని వెల్లడించారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఘాటుగా విమర్శించారు. తక్షణమే బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**బిజినపల్లి మండలకేంద్రంలో:**

**- బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం అగదు**

**- అఖిలపక్ష, బిసి జెఎసి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్**

బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష బీసీ జేఏసీ ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అన్ని దుకాణాలు ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందుకు మద్దతుగా మూసివేశారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన నేటికీ బీసీలకు అన్యాయం జరుగుతుందని ఈ దేశంలో మా జనాభా ఎంత మా వాటా ఎంత అంటూ నిరసనగలం ఎత్తారు.బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్ బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు, బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం, రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు...ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కుల సంఘాల నాయకులు, మరియు అన్ని పార్టీల కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు. ఎస్సీ,ఎస్టీ, బీఎస్పీ డివైఎఫ్ సంఘాల మైనార్టీ,సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

**లింగాల మండలకేంద్రంలో:** 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని బందుకు పిలుపునివ్వడంతో లింగాల మండలంలో మరియు గ్రామాల్లో వ్యాపారస్తులు సంపూర్ణ మద్దతు తెలిపారు మండల నాయకులు వ్యాపారస్తులు ఆటో యూనియన్ డ్రైవర్లు ప్రజలు బందుకు మద్దతు తెలిపారు.








# బిసి బంద్ ప్రశాతం





**డిపోలకే పరిమితం అయిన 800పై చీలుకు ఆర్టిసి బస్సులు**

**తేరుచుకోని పాఠశాలలు,కళశాలలు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు**

**మహబూబ్ నగర్ బ్యూరో18 (జనం సాక్షి) :** బీసిలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తు నేడు బీసి జేఏసి తలపెట్టిన బంద్ మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా కోనసాగుతుంది. ఉదయం ఆరు గంటలకే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ ఆర్టిసి బస్టాండ్ మందు బైఠాయించి నిరసన తేల్పారు. అనంతం కాంగ్రేస్ పార్టీ నేతలు సిరాజ్ ఖాద్రీ అంబేత్కర్ చౌరస్తా వద్ద నిరసన తేల్పారు. మహబూబ్ నగర్ ఆర్టిసి రీజీనల్ కార్యాలయ పరిధిలోని వివిధ డిపోలకు చేందిన 800 ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఉదయం 6 గంటలకే బీఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి పార్టీ నేతలు అంతా డిపోలో ముందు బైటాయించారు. అర్టిసి బస్సులు బయటికి వెళ్లకుండా అడ్డుకున్న ప్రయత్నం చేశారు. దీంతో ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సులు అన్ని డిపోలకే పరిమితమయ్యాయి.బస్సులన్ని ఎక్కడికక్కడ నిలిచి పోవడంతో రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి. బంద్‌కి జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యాపార సంస్థలు మద్దతు తేల్పాయి దింతో వ్యాపార సంస్థలు ఏవి తేరుచు కోలేదు. బంద్‌లో భాగంగా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని డిపోల వద్ద పోలిసులు గట్టి బందోబస్తు ను ఎర్పాటు చేశారు. బంద్‌లో భాగంగా ప్రయివేట్ స్కూల్స్ అన్నింటికీ ముందుగానే సెలువులు ప్రకటించి బంద్ లో పాల్గోంటున్నాయి.

**జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రశాంతంగా బంద్**

**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 18 (జనం సాక్షి)**

బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా అన్ని పార్టీలు,బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘాలు చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగిందని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.అందులో లో భాగంగా ప్రజలకు, ప్రభుత్వ ప్రాపర్టీ కి ఎలాంటి నష్టం గాని, అవాంఛనియా సంఘటనలు గాని జరుగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పర్యవేక్షించారు.

**ఎస్పీ పర్యవేక్షణలో సమర్థ భద్రతా వ్యవస్థ**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు భద్రతా చర్యలు తీసుకుని,ముఖ్య రహదారులు,వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా గద్వాల పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, బస్ స్టాండ్, ఓల్డ్ బస్టాండ్, రాజీవ్ మార్గ్, తదితర ప్రాంతాలను సందర్శించి పోలీసు ఏర్పాట్లను సమీక్షించారు.ఎస్పీ తో పాటు డి.ఎస్పీ మొగిలయ్య,డిపో మేనేజర్ సునీత,సి.ఐ. టంగుటూరి శ్రీను, ఎస్.ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.







**ప్రశాంత వాతావరణంలో భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో19 (జనం సాక్షి)**

బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుతో శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలో బంద్ సందర్భంగా ప్రజలు ప్రశాంతంగా సహకరించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. ప్రజా ఆస్తులకు లేదా ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐ.పి.ఎస్., స్వయంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్ స్టాండ్ చౌరస్తా, వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలను సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ప్రజల సహకారంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది అని అన్నారు.

**ఇస్నాపూర్‌లో రాస్తారోకో, బంద్.**

**పటాన్చెరు అక్టోబర్ 18 (జనం సాక్షి) :** జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుంది అని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో ఆయన బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక నేత కోల్కురి నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబెర్ ఆదిత్య రెడ్డి, టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్,సంజీవ, మైనారిటీ నాయకుడు ఖదీర్, ఎట్టెయ్య, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.



**గట్టు మండల కేంద్రంలో బిసి బంద్ విజయవంతం**



**గట్టు, అక్టోబర్ 18 (జనం సాక్షి)**

గట్టు మండల కేంద్రంలో బిసి జెఎసి,బీఆరెస్ పార్టీ నాయకులు, నడ్డిగడ్డ హక్కులనాయకులు, అఖిలపక్ష, బహుజన ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వాణిజ్య,వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాలయాలు బంద్ చేయడం జరిగింది. కార్యక్రమంలో బీఆరెస్ పార్టీనాయకులు కొళాయి భాస్కర్, ఆంజనేయులు, ఆంజనేయులు,నర్సింహులు, కృష్ణ, ఈరన్న,రమేష్, పాండు,సుధాకర్, అనిల్, తిమ్మరాజు, మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నడిగడ్డ హక్కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సకలం బంద్**



**శివ్వంపేట అక్టోబర్ 18 జనంసాక్షి:**

బీసీ ఐక్యవేదిక తెలంగాణ బందుకు పిలుపునివ్వడంతో సకల జనులు ఏకమై బందుకు సంపూర్ణ ప్రకటించి, ఆనందంగా బందులో పాల్గొన్నారు. ఈ బందుకు మద్దతు తెలుపుతూ విద్యాసంస్థలు వ్యాపార, వాణిజ్య సంస్థలు బందుకు పూర్తిస్థాయిలో సహకరించారు.

**స్వచ్ఛందంగా బందు పాటించిన వర్తక వ్యాపార షాపు యజమానులు**

**నంగునూరు అక్టోబర్ 18 (జనం సాక్షి)**

42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు నంగునూరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బీసీ బంద్ విజయవంతం కావడం జరిగింది. నంగునూరు మండల కేంద్రంలో వర్తక వ్యాపార షాపుల యజమానులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనడం జరిగింది. బీసీ నాయకులు ప్రభుత్వ పాఠశాలలో వెళ్లి పాఠశాల మూసేపేయడం జరిగింది.





ముంద్రాయి,పాలమాకుల బద్దిపడగ గ్రామాల్లో సిద్దిపేట టు హన్మకొండ వెళ్లే వాహనాలను అడ్డుకొని హైవే రోడ్డుపై బీసీ సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. తిమ్మాయిపల్లి గ్రామంలో బీసీ నాయకులు ప్రభుత్వ పాఠశాలను , కిరాణా షాప్ లోను బంద్ చేపియడం జరిగింది.మండలం వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు బందు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సజావుగా సాగిన బంద్**



**పాపన్నపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):**

ఉద్యమ గడ్డ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం మహా ఉధృతంగా సాగుతుంది. స్థానిక ఎన్నికలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల ను హైకోర్టు,సుప్రీంకోర్టు అనుమతించలేదు. దీంతో వివిధ పార్టీల,కుల సంఘాల నాయకులు కలిసి ఈ బంద్ లో పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. జనాభా ప్రతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,వ్యాపార దుకాణాలు ముసివేశారు. శనివారం పాపన్నపేటలో బంద్ ప్రశాంతంగా జరిగింది. వివిధ పార్టీ,సంఘాలు,అఖిలపక్ష నాయకులు ..శెట్టి శ్రీకాంతప్ప,గురుమూర్తి గౌడ్,ముశెట్టి కిష్టయ్య, కుర్తివాడ కిరణ్,గౌస్ పాషా,ఖలీమ్,కుమ్మరి విట్టల్, బికొండ రాములు,ఆకుల శ్రీనివాస్,వెంకట్ రాములు, పొతేదార్ ప్రేమ్ కుమార్,సుంకరి కిష్టయ్య, సతీష్, శ్రీరామ్ నరేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**

**సంగారెడ్డి, అక్టోబర్ 18 (జనం సాక్షి)**

బిసి లకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లింగాయత్ ఉపాధ్యక్షుడు అవంతచ సుధాకర్, నీలకంఠప్ప, బీరంగూడ లింగాయత్ అధ్యక్షుడు బస్వరాజ్, చందర్‌శేఖర్, జగదీశ్,సోమశేఖర్, పాట్లోల్ల ప్రభీన్ కుమార్, ధనం విజయ్, సుధాకర్,రాజ్ కుమార్ పాటిల్, పాట్లోల్ల మధుకర్, జగప్ప, ఓంకార్ ఇతర లింగాయత్ సమాజ సభ్యులు పాల్గొన్నారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



రోడ్డుపై బైఠాయించిన అఖిలపక్ష నాయకులు





**కౌడిపల్లి అక్టోబర్ 18,(జనంసాక్షి)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసి సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, నాయకులు, బీసీ సంఘాల నేతల ఆధ్వర్యంలో శనివారం రోజున సంపూర్ణ బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి నాయకులు గ్రామంలో తిరుగుతూ దుకాణాలు పెట్రోల్ బంకులు పాఠశాలలు బంద్ చేయించారు.

వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వారి దుకాణాలను మూసివేశారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా(765డి)జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కౌడిపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాటూరి శాఖయ్య, గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ కౌడిపల్లి మండల అధ్యక్షులు సారా రామ గౌడ్ ప్రముఖ నాయకులు మాట్లాడుతూ... 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాలని కలిసి కట్టుగా పోరాటం చేసి రిజర్వేషన్ సాధించుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖ నాయకులు మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి, పోల నవీన్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, అల్మాయి పేట ఎల్లం, బుజరంపేట మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, కురుమ లక్ష్మణ్, మక్బూల్, బురిగారి రఘు, ప్రదీప్ గౌడ్, కిషోర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు బిసి సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కొల్చారంలో...** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుకు అఖిలపక్షాలు మద్దతు పలికా యి.

ఈ సందర్భంగా కొల్చారం మండలంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు వేరువేరుగా గ్రామాలలో తిరుగుతూ దుకాణ, సముదాయాలు ప్రభుత్వ కార్యాలయాలు మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, పి ఎస్ ఎస్ చైర్మన్లు అరిగె రమేష్, నాగూరి మనోహర్, చిన్నారం ప్రభాకర్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, ముత్యం ప్రవీణ్, కాశీనాథ్, మాజీ సర్పంచులు ఉమా రాజా గౌడ్, గోదావరి, గౌరీ శంకర్, సిద్ధి రాములు, పాండ్ర వెంకటేశం, అరికెల నాగయ్య, సాయిబాబా గౌడ్, మోత్కు మల్లేశం, చౌరి గారి భాస్కర్, చిన్న రాములు, దుర్గాప్రసాద్, అక్కంగారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ అమలు చేస్తుంది**

**- కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్**

కాంగ్రెస్ పార్టీ బీసీలకు కచ్చితంగా 42% రిజర్వేషన్లు అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు. బిసి బందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు పలికిందని పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో కార్యకర్తలు వ్యాపార సంస్థ ప్రభుత్వ పాఠశాల లను, కార్యాలయాలను మూసిలించి బందు లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొండ కృష్ణ, మహేశ్వర్ రెడ్డి,శేఖర్, బాలరాజు, వెంకట్ గౌడ్, చిన్న గణపుర్ పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ బిజెపి బిసి మోర్చా ఉపాధ్యక్షుని ఎన్నిక



**వెల్దండ అక్టోబర్ 18 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలోని రాచూరు గ్రామానికి చెందిన బండ శ్రీశైలం ను బిసి మోర్చా ఉపాధ్యక్షునిగా నియమించినట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుర్మిద్దె యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలియజేశారు. త్వరలో తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని శ్రీశైలం మాట్లాడారు.

# దస్తగిరి తాత ఉర్సు ఉత్సవాలు



**గట్టు, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో దస్తగిరి తాత ఉర్సు ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కబడ్డీ మరియు సందరాళ్ళ పోటీల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సందరాళ్ళ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు హనుమంతు జయన్న బి.నరసింహులు,కే. నరసింహులు, గట్టు వాసు, అమరేష్, ఎల్లందొడ్డి శివన్న, రాయపురం నరసింహులు, రామాంజనేయులు, భీమన్న, శ్రీనాథ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విరమణ వేడుక




**పాపన్నపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** నాగ్సాన్ పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాంకిషన్ పదవీ విరమణ కార్యక్రమం ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు మొహమ్మద్ నజీరుద్దీన్ అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన విధి నిర్వహణలో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దారని,అనేక సామాజిక కార్యక్రమాలతో విశేష సేవలు అందించారన్నారు. ఈసందర్భంగా డీఈవో రాజిరెడ్డి,కొండల్ రెడ్డి,నీలకంఠం,పీడీ ఆనందం,డాక్టర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్,నర్సింలు, సిద్దేశ్వర్,రేఖ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లాల బాలికలు



**రాజాపూర్ అక్టోబర్ 18(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జిఎఫ్ అండర్ 17 బాలికల వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం మండలంలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. క్రీడా పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణ ఉమ్మడి జిల్లాల కు చెందిన 10 జట్లు క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో భాగంగా బాలానగర్ రెసిడెన్షి యల్ బాలికల పాఠశాల విద్యార్థినులు, రాజాపూర్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పేరేడ్, నృత్య ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది తో కూడిన రెండు జట్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన రెండు జట్లు నవంబర్ 13,14,15 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరుగు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శారద బాయి,ఎంఈఓ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎంఈఓ మంజుల,జనం పల్లి శశికళ రెడ్డి, శేఖర్ గౌడ్,బచ్చిరెడ్డి,యాదయ్య,వెంకటేష్,రామకృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్,కృష్ణయ్య, నరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించ చడం జరిగింది. ఈ విషయాన్ని అజిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య సిద్దగోని రమేష్ గౌడ్, కొప్పుల రవికుమార్ గౌడ్, సిద్దగోని పరమేష్, కాలే తిరుపతి, కాలే రామస్వామి, కాలే నారయ్య, జంగయ్య, వెంకటయ్య, శ్రీశైలం, శంకర్ , తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**- జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి. జ్ఞాన శేఖర్**





**చారకొండ,అక్టోబర్ 18 (జనంసాక్షి) :** పశువులకు రైతులు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి. జ్ఞాన శేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను మండల పశు వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ తో కలిసి ఆయన పరిశీలించారు. అంతకుముందు సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ షేక్ మదర్, ఓఎస్ శివరాం, గోపాలమిత్ర గిరిబాబు యాదవ్, మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైద్య నారాయణ జయంతి

**పాపన్నపేట,అక్టోబర్ 18 (జనంసాక్షి) :** ధన్వంతరి వైద్య నారాయణ జయంతి వేడుకలను పాపన్నపేట మండలం కొడుపాక గ్రామ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైద్య నారాయణుడు పురాతన కాలంలోనే వైద్య సేవలు అందించారని సంఘం నాయకులు గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,సంఘం సభ్యులు..భిక్షపతి,బలరాం, శివకుమార్,ప్రవీణ్,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హద్నూర్ కళాశాలలో విద్యార్థినీల శ్రమదానం

**న్యాల్ కల్, అక్టోబర్ 18, (జనం సాక్షి) :** మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో కళాశాలకు చెందిన విద్యార్థినీలు కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్త, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి ఆవరణను మెరుగుపరిచారు. ప్రతి శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సదాలక్ష్మి, రాజాసింగ్, జగదీశ్వర్, అర్జున్, శ్రీనివాస్, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

